


# మనం వరంగల్

ఉమ్మడి జిల్లా అనుబంధం

ఆదివారం, ఆగస్టు 27 2023 పేజీలు


జీవ వైవిధ్యానికి రక్ష

## హరితహారం

**-నగర మేయర్ గుండు సుధారాణి**

**-మొక్కలు నాటిన మేయర్, కలెక్టర్, కమీషనర్**

**-మంకీ ఫుడ్ కోర్టు లో హరితహారం**

**వరంగల్, ఆగస్టు 26, మనం న్యూస్ :** జీవ వైవిధ్యానికి రక్ష హరితహార కార్యక్రమమని నగర మేయర్ గుండు సుధారాణి అభిప్రాయపడ్డారు. భారత వజ్రోత్సవ వేడుకల ముగింపు తొమ్మిదో విడత హరితహారం కార్యక్రమంలో భాగంగా పర్యావరణ పరిరక్షణ లక్ష్యంగా పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వ ఆదేశం మేరకు రాష్ట్ర వ్యాప్తంగా కోటి మొక్కలు నాటడం లక్ష్యంలో భాగంగా బల్దియా పరిధి వరంగల్ జిల్లా పరిధి 40 వ డివిజన్ మంకీ ఫుడ్ కోర్టు లో శనివారం ఏర్పాటు చేసిన మొక్కలు నాటే కార్యక్రమంలో మేయర్ కలెక్టర్ ప్రావీణ్య, కమీషనర్ షేక్ రిజ్వాన్ భాషా తో కలిసి పాల్గొని మొక్కలు నాటారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మేయర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి కె చంద్రశేఖరరావు సరికొత్త ఆలోచనతో ప్రారంభించిన 'హరితహారం' కార్యక్రమం వల్ల ఎటు చూసినా పచ్చదనానికి, ఆహ్లాదకర వాతావరణానికి జీవం పోస్తోందని తెలిపారు. పర్యావరణాన్ని పరిరక్షించడానికి మానవ జాతి చేసిన మూడవ అతిపెద్ద పర్యావరణ పరిరక్షణ ప్రయత్నంగా ప్రపంచ వ్యాప్తంగా హరితహారం గుర్తింపు పొందిందన్నారు. రాష్ట్రం ఏర్పడిన నాటినుండి ఇట్టి కార్యక్రమాన్ని దశల వారిగా అమలు చేయడం వల్ల హరిత వనాలు తయారు కావడం జరిగిందని, పిల్లలు ఎదిగే విధంగా మొక్కల ఎదుగుదల కనిపిస్తుందని కార్యక్రమ ఫలితాలు కనిపిస్తున్నాయని, మంకీ ఫుడ్ కోర్టు లో వాకింగ్ ట్రాక్ -మిగతా 2లో

### కోటి వృక్షార్చన కార్యక్రమంలో భాగంగా

## మొక్కలు నాటిన ఎమ్మెల్యే చల్లా



**వరంగల్, ఆగస్టు 26, మనం ప్రతినిధి :** రాష్ట్రంలో గ్రామాలు, పట్టణాలు, నగరాలు పచ్చగా ఉండేందుకు, ఆహ్లాదకర వాతావరణం అంతటా విస్తరించేలా తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన కోటి వృక్షార్చన కార్యక్రమం చేపట్టిందని పరకాల శాసన సభ్యులు చల్లా ధర్మారెడ్డి అన్నారు. సంగెం మండలం కుంటపల్లి గ్రామంలో కోటి వృక్షార్చన కార్యక్రమంలో భాగంగా పకృతి వనంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అడవుల శాతాన్ని పెంచడానికి, గ్రామాలు, పట్టణాలు, నగరాలు పచ్చగా ఉండేందుకు, ఆహ్లాదకర వాతావరణం అంతటా విస్తరించేందుకు తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ఈ పథకం ఎంతో దోహదం చేసిందన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు సీఎం కేసీఆర్ ప్రత్యేకంగా దృష్టి సారించారని. -మిగతా 6లో





# అమ్మకానికి రెవెన్యూ రికార్డులు

**రూ. 10 వేలు కొట్టు.... రికార్డు పట్టు**

**పరిశీలిస్తే సెటిల్మెంట్ పట్టా**

**మండలంలో రెవెన్యూ బ్రోకర్ల ఆగడాలు**

**ఇష్టానరీతిలో దొంగ సెటిల్మెంట్ల దందా**

**రూ. లక్షల్లో సంపాదిస్తున్న మాయగాళ్లు**

వెంకటాపురం నుగూరు, ఆగష్టు 26, మనం న్యూస్ : అక్రమాలకు కేరాఫ్ అడ్రస్ గా మారింది వెంకటాపురం నుగూరు మండలం. పైసలిస్తే చాలు ఎంతటి పనులునైనా చేసే కేటుగాళ్లు అధికమైపోయారు. ఒకప్పుడు రైతులను నట్టేట ముంచిన వ్యక్తులే నేడు దర్జాగా తిరుగుతున్నారు. వీటన్నిటికీ మూలం రెవెన్యూ శాఖ నే అంటే ఆశ్చర్యం కలగక మానదు. ఇటీవల కాలం వరకు ఇక్కడ తహసిల్దారుగా పనిచేసిన వ్యక్తితో పరిచయాలు పెంచుకున్న మండలంలోని కొందరు వ్యక్తులు మార్కెట్లో ఇష్టానుసారంగా కొందరు రైతుల నుండి పట్టాలు ఇప్పిస్తామంటూ నమ్మబలికి రూ. లక్షల్లో డబ్బులు వసూలు చేశారు. వీరికి అప్పటి తహసీల్దార్ తో చీకటి ఒప్పందాలు ఉండటంతో వీరి ఆగడాలు మితిమీరి పోయాయనే ఆరోపణలు ఉన్నాయి. ఏకంగా రెవెన్యూ రికార్డులే కొందరు అమ్మకానికి పెట్టారు. అయితే సెటిల్మెంట్ పట్టాల పేరుతో కొందరు వ్యక్తులు పదివేల రూపాయలు చెల్లిస్తే చాలు ఎవరి పేరు మీదైనా ఎంత విస్తీర్ణమైన సెటిల్మెంట్ పట్టా సృష్టించి రైతులకు ఇచ్చేశారు. రెవిన్యూ రికార్డుల్లో వారి పేరు ఉండదు. కానీ సెటిల్మెంట్ పట్టా కేటుగాళ్లకు సొమ్ములు చెల్లించిన రైతుల వద్ద ఉంటుంది. అవన్నీ నకిలీ పట్టాలే. పూర్వము ఈ ప్రాంతమంతా కాకినాడ జిల్లాలో అంతర్భాగముగా ఉండేది. పూర్వపు నువ్వు కూడా తాలూకా వెంకటాపురం జమీందారు పరిపాలనలో ఉండేది. జమీందారీ వ్యవస్థ రద్దు అయిన తర్వాత పట్టాలు కొందరివి డిజే లవ్ అయినాయి. భూమిపై హక్కులు ఉన్న రైతులు రాజమండ్రి, భద్రాచలం ప్రాంతాల్లోని సెటిల్మెంట్ ఆఫీసులకు వెళ్లి దరఖాస్తు చేసుకొని భూమికి సంబంధించిన ఆధారాలు చూపిస్తే డిజేలవుడు సెటిల్మెంట్ పట్టాకు సెటిల్మెంట్ పట్టా ఇచ్చేవారు. ఈ విధంగా కొన్ని సంవత్సరాల పాటు ఇదే పద్ధతి కొనసాగింది. అయితే ఇక్కడ భూమికి సంబంధించిన పాత రికార్డులన్నీ సెటిల్మెంట్ ఆఫీసులో ఉండేవి కాబట్టి అసలైన రైతులు పట్టా లు పొందేవారు. గత దశాబ్ద కాలంగా సెటిల్మెంట్ ఆఫీసుల్లో కొందరు మాయగాళ్లు నెక్లెస్ సెటిల్మెంట్ పెట్టాలి ఇవ్వడంలో ఆరితేరిపోయి కొందరు ఏజెంట్ల ద్వారా -మిగతా 2లో

## కలెక్టర్ గారు పట్టించుకోండి...

**-ఆర్డిఓ గారు చర్యలు తీసుకోండి...**

**-తాటికొండలో ఇసుక తవ్వకాలను నిలుపుదల చేయండి**

**-మొరపెట్టుకుంటున్న కుల సంఘాలు**





**స్టేషన్ఘన్పూర్, ఆగస్టు 26, మనం న్యూస్ :** మండలంలోని తాటికొండ గ్రామంలో అక్రమంగా ఇసుక తవ్వకాలు రోజురోజుకు పెరుగుతున్నాయి దీనివలన బొందల గడ్డ కరువయ్యే పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ఎన్నిసార్లు ట్రాక్టర్ యజమానులకు చెప్పినా పట్టించుకున్న పాపాన పోలేదు అధికారుల అండదండలు ఉన్నాయా రెవెన్యూ ప్రోత్సాహం ఉందా మాకు తెలియటం లేదు చివరకు చనిపోయిన శవాల గడ్డల పైన కూడా ఇసుక తీస్తున్నారంటే ఎవరి వలన ఈ తతంగం జరుగుతున్నదని పలువురు కుల సంఘాల నాయకులు తీవ్రంగా విమర్శలు చేస్తున్నారు వెంటనే కలెక్టర్ స్పందించాలని ఆర్డీవో చర్యలు తీసుకోవాలని రజక. నాయి బ్రాహ్మణ .విశ్వబ్రాహ్మణ. మాల కుల సంఘాలకు చెందిన నాయకులు అధికారులను కోరుతున్నారు. వివరాల్లోకి వెళితే తాత ముత్తాతల కాలం నుండి చిట్యాల గడ్డ దీనికి మరో పేరు సర్దార్ సర్వాయి పాపన్న ఏలిన గడ్డ ఈ ప్రాంతంలో చాకలి మంగలి నాయి బ్రాహ్మణ మాల కులస్తులు చనిపోయిన శవాలను కాల్ చేస్తుంటారు కొందరిని బొందా పెడుతుంటారు అయితే ఇటీవల భారీ వర్షం వచ్చి చెత్తాచెదారం తొలగిపోయింది ఇక్కడ ఇసుక పేరుకుపోయి చూడచక్కగా ఉన్నది దీనిని కన్నేసి నా ట్రాక్టర్ యజమానులు రాత్రి వేళలో యదేచ్ఛగా త్రవ్వకాలు మొదలుపెట్టారు ఇక ఇట్టి విషయాన్ని గ్రామపంచాయతీ అధికారులకు మండల మరియు జిల్లా స్థాయి అధికారులకు మొరపెట్టుకున్నప్పటికీ పట్టించుకున్న పాపాన పోవటం లేదని వెంటనే జనగామ కలెక్టర్ స్పందించి మాకు న్యాయం చేయాలని అట్టి యజమానులపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## బాబు జగ్జీవన్ రామ్ జంక్షన్ లెనిన్ నగర్‌లో మదర్ థెరిసా జయంతి వేడుకలు



**వరంగల్ పోచమ్మమైదాన్, ఆగస్టు 26, మనం న్యూస్ :** మదర్ థెరిసా 113 వ జన్మదిన వేడుకలు మేకల సుధాకర్ ఆధ్వర్యంలో దేశాయిపేట్ లోని బాబు జగ్జీవన్ రామ్ జంక్షన్ లో ఘనంగా నిర్వహించారు. ఇట్టి ముఖ్య అతిగా ప్రిన్సిపాల్ జన్ను యేసుపాదం మదర్ థెరిసా చిత్రపటానికి పూలమాల వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మదర్ థెరిసా సేవ భావం కలిగిన గొప్ప మాతృమూర్తి ప్రపంచంలో ప్రతి ఒక్కరు మదర్ అని పిలువబడే ఒకెఒక్కరూ మదర్ థెరిసా ప్రార్థించే పెదవుల కన్నా సహాయం చేసే చేతులె మిన్న అనే వాక్యం నన్ను ఎంతగానో ప్రేరేపించింది అన్నారు. మీ నేస్తం హెల్పింగ్ సొసైటీ వ్యవస్థాపకులు ఆకులపెల్లి యాకోబు మాట్లాడుతూ మదర్ థెరిసా స్ఫూర్తితో మా యొక్క సొసైటీ ద్వారా ఎంతోమంది పేదలకు, అనాధలకు, వృద్ధులకు గత నాలుగు సంవత్సరాలనుండి సహాయం చేస్తున్నాము అన్నారు. అనంతరం కేక్ కట్ చేసి చిత్రపటానికి పువ్వులు చెల్లి వారిని స్మరించుకున్నారు. ఇట్టి కార్యక్రమానికి విసిష్ట అతిథులు విద్యావేత్త ఓయసిస్ స్కూల్ ప్రిసిపల్ %ణతీ%.జెఎస్ పరంజ్యోతి చిత్రపటానికి పూలమాల వేశారు. మాజీ కార్పొరేటర్ జన్ను పూర్ణ ప్రసన్న, దేశాయిపేట్ పట్టణ పెద్దలు జన్ను సుశీరాజ్, జెసి కోర్నెల్, జన్ను సుధాకర్, దామెర రమేష్, జన్ను కుమార్, గిన్నారం నారాయణ, తెలంగాణా దళిత సేన వ్యవస్థాపకులు జన్ను అనిల్ కుమార్, టీచర్స్ మంద సురేష్, జన్ను మధుకర్, యువకులు పోలేపక ఉదయ్, మేకల సునీల్, మేకల భానుచరణ్, మంద రాజు, పిల్లలు, మహిళాలు తదితరులు పాల్గొన్నారు.

# జీవ వైవిధ్యానికి రక్ష హరితహారం

**మొదటి పేజీ తరువాయి....**

ఏర్పాటు చేయడం జరుగుతుందని, బల్దియా వ్యాప్తంగా ఖాళీ స్థలాలను పరిరక్షించడం జరుగుతుందని, అలాంటి చోట్ల మొక్కలు నాటి పరిరక్షిస్తామని, గతంలో సీఎం కేసిఆర్, రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ జన్మదినం సందర్భంగా గ్రేటర్ వరంగల్ లో పెద్దఎత్తున మొక్కలు నాటడం జరిగిందని, ఎస్ఆర్ఎస్పి స్థలంలో 6 ఎకరాల విస్తీర్ణం లో పండ్లు, పూల మొక్కలతో పాటు గిరిక తాళ్ళ మొక్కలను నాటడం జరిగిందని, వాటి సంరక్షణ బాధ్యతను స్వయం సహాయక మహిళ బృందాలకు ఇవ్వడం వల్ల వారు నేడు ఉపాధి పొందుతున్నారని, స్థలాల పరిరక్షణ తోపాటు చెరువు కుంటలను సంరక్షించడం ఇందుకోసం ప్లాంటేషన్ కార్యక్రమాలు చేపట్టడం తోపాటు గిరిక తాళ్ళు, యూకలిప్టస్ చెట్లను నాటడం జరుగుతుందని, ఇప్పటికే నాగమయ్య కుంట, అగర్తల ప్రాంతంలో బతుకమ్మ కుంట వంటి ప్రాంతాలు గుర్తించడం జరిగిందని మేయర్ అన్నారు.

వరంగల్ కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ గతంలో నాటిన మొక్కలు నేడు పండ్ల ను ఇస్తున్నాయని, వరంగల్ జిల్లా వ్యాప్తంగా గా 3 లక్షల పెద్ద మొక్కలు నాటడం లక్ష్యంగా సూచించడం జరిగిందని, జిల్లా పరిధి లోని గ్రామ పంచాయతీలు, మునిసిపాలిటీ లలో మొక్కలు నాటడం జరుగుతుందని, వీటితో పాటు హెూం సైడ్ మొక్కల పెంపకంలో భాగంగా మొక్కలను అందజేయడం జరుగుతుందని, ఆర్పి లు, ఎస్‌హెచ్‌జీ లు మొక్కలను నాటడంతో పాటు వాటిని సంరక్షించే బాధ్యతను తీసుకోవాలని కలెక్టర్ అన్నారు. బల్దియా కమీషనర్ షేక్ రిజవ్వాన్ బాషా మాట్లాడుతూ దశాబ్ది ఉత్సవాలు 22 రోజుల పాటు నిర్వహించడం జరిగిందని, 9 వ విడత హరితహరం కార్యక్రమంలో భాగంగా హన్మకొండ, వరంగల్ జిల్లా పరిధిలో మొక్కలు నాటడం జరుగుతుందని, 2014-15 సం.కాలం లో వర్షాభావ పరిస్థితుల వల్ల పచ్చదనం తగ్గడం వల్ల అట్టి లోటు ను పూర్తి చేయడంతో పాటు కాలుష్యాన్ని తగ్గించడం కోసం మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఫ్లాగ్ షిప్ ప్రోగ్రామ్ గా చేపట్టడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా మేయర్, కలెక్టర్ లు ఫుడ్ కోర్టు అవరణలో గల పోచమ్మ దేవతకు కొబ్బరి కాయలు కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆర్పి లకు అతిథుల చేతుల మీదుగా మొక్కల అందజేత జరిగింది. ఇట్టి కార్యక్రమంలో స్థానిక డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి, అదనపు కమిషనర్ అనిసుర్ రషీద్, సిఎంహెచ్ఓ డా రాజేష్, బయలజిస్ట్ మాధవ రెడ్డి, డిఎఫ్ఓ లావణ్య, హెచ్ఓ రమేష్, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ సదానందం, టిపిఆర్ఓ రాజేష్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# అమ్మకానికి రెవెన్యూ రికార్డులు






**మొదటి పేజీ తరువాయి....**

వేలాది రూపాయలు వసూలు చేసి నెక్లెస్ సెటిల్మెంట్ పెట్టాలి ఇవ్వడం మొదలుపెట్టారు. సెటిల్మెంట్ ఆఫీసులోని రికార్డుల్లో ఉన్న పేర్లలో జిరాక్స్ రూపంలో కొత్తగా సృష్టించి రికార్డులను ఇష్టాన్ని రీతిలో బయటకు ఇచ్చేస్తున్నారు. ఇది ఆసరాగా చేసుకొని నకిలీ సెటిల్మెంట్ పట్టా కాపీలను సృష్టించి రైతులను దోచేసే కేటుగాళ్లు మార్కెట్లోకి వచ్చారు. ఇంకేముంది వారు ఆడిందే ఆట, వాడిందే పాటగా మారిపోయింది. ఇప్పటివరకు మండలంలో నకిలీ సెటిల్మెంట్ పట్టా కాపీలు మార్కెట్లో వందల సంఖ్యలో ఉన్నాయంటే పరిస్థితి ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. కొందరు రైతులతోపాటు ఈ ప్రాంతంలో తమకు భూమి కావాలనుకునే కొందరు స్వార్థపరులు ఇటువంటి కేటుగాళ్లను ఆశ్రయిస్తుండడంతో మాయగాళ్లకు మరింత కలిసి వస్తోంది. బ్రోకర్లకు రూ. వేళల్లో సొమ్ములు చెల్లించి నకిలీ సెటిల్మెంట్ పట్టాలు పొందిన వ్యక్తులు, ఆ రికార్డులతో రెవెన్యూ కార్యాలయాన్ని సంప్రదిస్తున్నారు. మీసేవ ద్వారా పట్టా కోసం దరఖాస్తు చేసుకుంటున్నారు. అయితే దరఖాస్తు జిల్లా కలెక్టర్ కార్యాలయానికి వెళ్ళాక అక్కడ వాటిని పరిశీలిస్తే తమ వద్ద ఆ రికార్డులకు సంబంధించిన ఆధారాలు ఏమీ లేవని అక్కడి నుండి దరఖాస్తు తిరిగి ఇక్కడికి వస్తోంది. వాస్తవానికి భూప్రక్షాళన, రెవెన్యూ వ్యవస్థ పునర్వ్యవస్థీకరణ అనంతరం తెలంగాణ ప్రభుత్వం రెవెన్యూ రికార్డులను క్రమబద్ధీకరించింది. ఆయా మండలాలకు సంబంధించిన రెవెన్యూ రికార్డులు తహసిల్దార్ కార్యాలయం తో పాటు ఆర్డీఓ, జిల్లా కలెక్టర్ కార్యాలయాల్లో రికార్డును అందుబాటులో ఉంచింది. ఇక్కడ తప్పుడు సెటిల్మెంట్ కాపీ తెచ్చిన వ్యక్తి దరఖాస్తు చేస్తే తమ వద్ద అందుబాటులో లేదని చెప్పి పంపే కేసులే ఇటీవల అధికం అయ్యాయి. రెవెన్యూ రికార్డులు బహిరంగ మార్కెట్లో విచ్చలవిడిగా అమ్మకానికి వస్తున్నా వీటిపై స్పందించి విచారణ జరిపే ప్రయత్నాన్ని ఏ అధికారి చేయడం లేదు. జిల్లా కలెక్టర్ కార్యాలయానికి విచ్చలవిడిగా ఇటువంటి తప్పుడు దరఖాస్తులు వస్తున్నా, వాటిపై కనీస విచారణ చేయాలన్న ఆలోచన జిల్లా ఉన్నతాధికారికి కలగకపోవడం విడ్డూరం. ఒకే ప్రాంతం నుండి ఇలాంటి దరఖాస్తులు వస్తున్న జిల్లా అధికారులకు కనీస అనుమానం రాకపోవడం విశేషం. ఇకనైనా జిల్లా కలెక్టర్ స్పందించి నకిలీ సెటిల్మెంట్ పట్టాడపై విచారణ జరపాలని, రెవెన్యూ కేటుగాళ్లపై చర్యలు తీసుకోవాలని ఈ ప్రాంత వాసులు కోరుతున్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే గండ్ర



**పరకాల, ఆగస్టు 26, మనం న్యూస్ :** పరకాల లలిత కన్వేషన్ హల్ లో జరిగిన చెల్పూరు గ్రామ వాస్తవ్యులు అడ్దూరి రాం గోపాల్ రావు వసంత దంపతుల కుమారుడు అరుణ్ రావు మానస వివాహ వేడుకలో పాల్గొని నూతన వధువవరులను భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర వెంకట రమణారెడ్డి ఆశీర్వదించారు

## కాటారం రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేస్తూ జీవో జారీ




**కాటారం, ఆగస్టు 26, మనం న్యూస్ :** కాటారంను రెవెన్యూ డివిజన్ గా ఏర్పాటు చేస్తూ ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రెటరీ నవీన్ శుక్రవారం జీవో జారీ చేశారు. కాటారం, మహాదేవపూర్, మహా ముత్తారం, మల్హర్ రావు, పలిమెల ఐదు మండలాలను కలుపుకొని ప్రభుత్వం కాటారంను రెవెన్యూ డివిజన్ గా ఏర్పాటు చేసింది. కాటారం రెవెన్యూ డివిజన్ గా ఏర్పాటు చేయడంతో ఆయా మండలాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పరిపాలన సౌలభ్యం సులభతరం విద్యావంతులు విశ్లేషిస్తున్నారు.

## నూతనంగా వచ్చిన ఆర్‌డిఓ ను సన్మానించిన డాక్టర్ అనితా రెడ్డి



**హనుమకొండ, ఆగస్టు 26, మనం న్యూస్ :** సీనియర్ సిటిజన్స్ ఫోరం హన్మకొండ తరపున ఆర్‌డిఓ కార్యాలయంలో నూతనంగా విచ్చేసిన హన్మకొండ ఆర్‌డిఓ రమేష్ ని సీనియర్ సిటిజన్స్ ట్రిబ్యునల్ బెంచ్ మెంబర్ డాక్టర్ అనితా రెడ్డి, సీనియర్ సిటిజన్స్ ఫోరం ప్రెసిడెంట్ డాక్టర్ చంద్రమౌళి, సెక్రటరీ దేవాచారి చేతుల మీదుగా ఆర్‌డిఓ రమేష్ ని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డాక్టర్ అనితా రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న ట్రిబ్యునల్ బెంచ్ ని రెగ్యులర్ గా నిర్వహిం చాలని, సీనియర్ సిటిజన్స్ చట్టం ని ప్రజల కు తెలిసే విధంగా కార్యక్రమాలు చేపట్టాలని కోరగా, ఆర్‌డిఓ సానుకూలంగా స్పందించి వృద్ధుల సమస్యల పట్ల తాను చేయగలిగినవి చేస్తానని కలిసి పనిచేదాదమని అన్నారు. అనంతరం సీనియర్ సిటిజన్స్ మాస పత్రిక ని ఆవిష్కరణ చేసారు, తరువాత ఇప్పడి వరకు వచ్చిన ట్రిబ్యునల్ కేసుల గురించి అడిగి తెల్సుకొని డాక్టర్ అనితా రెడ్డి తో చర్చించారు అనంతరం ట్రిబ్యునల్ బెంచ్ ను నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమంలో ఆర్‌డిఓ రమేష్, సీనియర్ సిటిజన్స్ ట్రిబ్యునల్ బెంచ్ మెంబర్ డాక్టర్ అనితా రెడ్డి, డాక్టర్ చంద్రమౌళి, దేవాచారి, రజినీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్‌లో చేరికల పర్వం

**-గులాబి కండువా కప్పుకున్న సీనియర్ కాంగ్రెస్ నాయకులు**
**-పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే చల్లా**



**ఆత్మకూరు, ఆగస్టు 26, మనం న్యూస్ :** తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు చూసి ఇతర పార్టీల నాయకులు బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని పరకాల శాసన సభ్యులు చల్లా ధర్మారెడ్డి అన్నారు. ఆత్మకూరు మండలం గుడెప్పాడ్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ఒకటవ వార్డు మెంబర్ ఎంబటి రాజయ్య తో పాటు సీనియర్ కాంగ్రెస్ నాయకులు పెండ్యాల బుచ్చిరెడ్డి, అరెల్లి శ్రీనివాస్, పిరికి పోషాలు గులాబి కండువా కప్పుకున్నారు. వారికి ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి గులాబి కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీకి ఎనలేని ఆదరణ లభిస్తుందన్నారు. నిరు పేదల సంక్షేమానికి బిఆర్ఎస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను చేపడుతుందన్నారు. అన్ని వర్గాల వారికి కేసీఆర్ సముచిత స్థానం కల్పిస్తుందని తెలిపారు. పార్టీ విధానాలను అనుసరిస్తూ, పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఎమ్మెల్యే దిశా నిర్దేశం చేశారు. అందరితో పాటు పార్టీలో చేరిన ప్రతి ఒక్క కార్యకర్తకు పార్టీ అన్ని విధాలుగా అండగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే రాజయ్యను అవమానిస్తే ఊరుకోం

**-కృష్ణ రెడ్డి పై ఎస్సి. ఎస్టీ కేసు నమోదు చేయాలి**
**-పోలీస్ స్టేషన్ బిఆర్ఎస్ దళితనాయకులు ఫిర్యాదు**



**లింగాల ఘనపురం, ఆగస్టు 26, మనం న్యూస్ :** కార్యకర్త మరణించగా శవ యాత్రలో పాల్గొని డప్పు కొట్టిన స్థానిక ఎమ్మెల్యే డా తాటికొండ రాజయ్య వీడియోను అవమానకరంగా మార్ఫింగ్ చేసి గ్రూప్ లో పెట్టిన సిరిపురం గ్రామానికి చేందిన వేముల కృష్ణ రెడ్డి పై ఎస్సి ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని బిఆర్ఎస్ దళిత నాయకులు శనివారం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా దళిత నాయకులు మాట్లాడుతూ శుక్రవారం రోజున స్థానిక ఎమ్మెల్యే రాజయ్య బిఆర్ఎస్ కార్యకర్త మరణించటంతో అక్కడికి వేళ్ళి ఆ కుటుంబానికి సానుభూతి తెలియజేస్తూ. డప్పు కొట్టిన వీడియో ను మార్ఫింగ్ చేసి గ్రూపులో పెట్టాడని ఆ వీడియో మాదిగల అస్థిత్వాన్ని దెబ్బతీసేవిధంగా ఉందని మార్ఫింగ్ చేసిన అగ్రవర్ణానికి చెందిన వేముల కృష్ణా రెడ్డి పై కేసు నమోదు చేయాలని అన్నారు. తప్పుడు వీడియోల ధ్వార నాలుగు సార్లు ప్రాతినిధ్యం వహించిన ఎమ్మెల్యే రాజయ్య ను అవమాన పరచడం మంచిది కాదని అన్నారు. వీడియో ను ప్రోత్సయించిన గ్రూప్ అడ్మిన్ పై కేసు పెట్టాలన్నారు

## కస్తూర్బా పాఠశాలలో మొక్కలు నాటిన ఎంపిపి



**లింగాల ఘనపురం, ఆగస్టు 26, మనం న్యూస్ :** స్వాతంత్ర వజ్రోత్సవాల ముగింపు ఉత్సవలులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం కోటి మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టగా స్థానిక ఎంపిపి చిట్ల జయశ్రీ ఉపేందర్ రెడ్డి మండలంలోని నాగరం, నెల్లుట్ల, బండ్ల గూడెం గ్రామంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలలో పిల్లలతో కలిసి మొక్కలు నాటిన్నారు. ఈ కార్యమంలో ఎంపీడీఓ సురేందర్ నాయక్, ఎంపీఓ మల్లిఖార్జున్, సర్పంచ్ లు సాదం విజయ మనోహర్, చిట్ల స్వరూపారాణి భూపాల్ రెడ్డి, ఎంపీటీసీ కేమిడి భిక్షపతి, స్పెషల్ ఆఫీసర్ అన్నపూర్ణ, పంచాయతీ కార్యదర్శులు, అధికారులు, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు

## స్థానిక పోలింగ్ స్టేషన్‌ను సందర్శించిన ఈవి శ్రీనివాస్ రావు



**హనుమకొండ టౌన్, ఆగస్టు 26, మనం న్యూస్ :** స్థానిక పోలింగ్ స్టేషన్ ను సామజిక వేత్త ఈవి శ్రీనివాస్ రావు సందర్శించి బూత్ లెవల్ ఆఫీసర్‌లతో చర్చించి, కుటుంబ ఓట్లను 2 వ ఎస్-ఎస్ఆర్ ఓటర్ జాబితాలో ధ్రువికరించుకున్నారు. మీరు జాబితాలో ఉన్న పేర్లను స్థానిక పోలింగ్ స్టేషన్ లో ధృవీకరించుకోవడం ప్రజల భాద్యత అని, ఆగష్టు 27, సెప్టెంబర్ 2, 3వ తేదీలలో నిర్వహిస్తున్న స్పెషల్ క్యాంపెయిన్ లో మీ పోలింగ్ స్టేషన్ లో మీ ఓటును ధృవీకరించుకోవాలని, ఓటరు నమోదు సవరణలు చేసుకునే అవకాశం ఉందన్నారు.

# హరితహారంలో భాగంగా మొక్కలు నాటిన ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి



**నర్సంపేట, ఆగస్టు 26, మనం న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మొక్కలు నాటి పచ్చదనంతో కనపడాలనే లక్ష్యంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "తెలంగాణకు హరితహారం" కార్యక్రమంలో భాగంగా శనివారం నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలోని 4 వ వార్డు సర్వాపురంలోని పట్టణ ప్రకృతి వనం నందు మున్సిపాలిటీ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన హరితహారం కార్యక్రమంలో ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్, కమిషనర్, కౌన్సిలర్లు, పట్టణ పార్టీ ముఖ్య నాయకులు, క్లస్టర్ భాద్యులు, ఇతర ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌లో చేరిన 40 కాంగ్రెస్ కుటుంబాలు



**నెక్కొండ, ఆగస్టు 26, మనం న్యూస్ :** నెక్కొండ మండలం బంజరపల్లి గ్రామం నుండి కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి 40 కుటుంబాలు బిఆర్ఎస్ పార్టీలో చేరాయి. బిఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులు, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై ఎంతోమంది గులాబీ దళంలో చేరడం రివాజుగా మారింది. కేసిఆర్ సర్కారుతోనే అభివృద్ధి సాధ్యం అనేది నానుడిగా మారింది. అందుకే అభివృద్ధి కావాలంటే బిఆర్ఎస్ ప్రభుత్వంతోనే అవుతుందని జనం బలంగా నమ్ముతున్నారు. ఈ నమ్మకంతోనే శుక్రవారం నెక్కొండ మండలం బంజరపల్లి గ్రామం నుండి కాంగ్రెస్ పార్టీకి చెందిన 40 కుటుంబాలు బిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది. నూతనంగా పార్టీలోకి చేరిన వారికి ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు, ఎంపిపి, సర్పంచ్, గ్రామ పార్టీ నాయకులు, వార్డు సభ్యులు, క్లస్టర్ భాద్యులు, ఇతర ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## కోటి మొక్కల పెంపకం కార్యక్రమంలో మొక్కలు నాటిన ఎంపీపీ



**కాటారం, ఆగస్టు 26, మనం న్యూస్ :** కాటారం మండలంలోని రైతు వేదిక సమీపంలోని తిమ్మన కుంట వద్ద కోటి మొక్కలు పెంపడమే లక్ష్యంగా తిమ్మన కుంట సమీపంలో కాటారం మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడు కొంతకాని సమ్మయ్య మొక్కలు నాటారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెట్లను పెంచడంలో నాటి అశోకుని స్ఫూర్తిగా తీసుకొని మొక్కలను పెంచాలని తెలిపారు మొక్కల నుండి మనుషులకు ఆక్సిజన్ వస్తుందని మొక్కలు పండ్లు పూలు కలప వివిధ రూపాలలో మనిషికి సహాయపడతాయని తెలిపారు ఈ కార్యక్రమంలో కాటారం సర్పంచ్ తోటరాదమ్మ, ఉప సర్పంచ్ నాయిని శ్రీనివాస్, ఎంపీటీసీ తోట జనార్ధన్, ఎంపీడీవో శంకర్ నాయక్, ఎంపీ ఓ పెంద్రయ్య నాయకులు, కుంభం రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# హరితహారంలో భాగంగా మొక్కలు నాటిన మేయర్, కలెక్టర్, బల్దియా కమిషనర్





**వరంగల్, ఆగస్టు 26, మనం న్యూస్ :** తెలంగాణకు హరితహారం లో కోటి మొక్కలు నాటే కార్యక్రమంలో భాగంగా శనివారం కరిమాబాద్ మంకి ఫుడ్ కోర్ట్ లో గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య, వరంగల్ మున్సిపల్ కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా, కార్పొరేటర్ మరుపెల్లి రవి మొక్కలు నాటారు.

# ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న పాదయాత్ర





**పరకాల, ఆగస్టు 26, మనం న్యూస్ :** ధర్మ సమాజ్ పార్టీ డీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి పూరెల్ల రమేష్ చేపట్టిన పాదయాత్ర 6 ఆరవ రోజుకు చేరుకుంది పరకాల మండలం వెల్లంపల్లి గ్రామంలో ఇంటింటి ప్రచారం చేసి గ్రామ ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు పరకాల నియోజకవర్గంలో అగ్రకులాల మూడు పార్టీలు బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ ప్రజలను మూడు ముక్కలను చేసి వారిని ముడి సరుకులుగా వాడుకొని అగ్రకులాలు అధికారంలోకి వచ్చి అణగారిన ప్రజలని అంధకారంలోకి నెట్టివేసారని మన బ్రతుకులు మారాలంటే మన జీవితాల్లో వెలుగులు చూడాలంటే మనం స్వయంగా అధికారంలోకి రావాలని అన్నారు అందుకోసం మాన్యశ్రీ కాన్షీరామ్ రాజకీయ యుద్ధం రీతిలో యుద్ధం చేయాలని అన్నారు డీఎస్పీ అధికారంలోకి వస్తేనే అందరికీ సమన్యాయం జరుగుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో పాదయాత్ర ఇంచార్జ్ చుక్క రత్నాకర్ డీఎస్పీ రాష్ట్ర నాయకులు రాజు పూలమాల జిల్లా నాయకులు మేకల యుగంధర్ గోల్కొండ రాజేష్, సిలువేరు రవి నియోజకవర్గ నాయకులు బొచ్చు నాగరాజు కృష్ణ రవీందర్ సలీం పాషా అమరేందర్ మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మథర్ థెరిసా
# జయంతి వేడుకలు



**పరకాల, ఆగస్టు 26, మనం న్యూస్ :** స్థానిక శాసన సభ్యులు చల్లా ధర్మారెడ్డి ఆదేశానుసారం బిఆర్ఎస్ పరకాల పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అందులో భాగంగా మథర్ థెరిసా చిత్రపటానికి పలువురు నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా శాంతిని చూపించి, అనాథలకు, దిక్కు మొక్కు లేనివారికి అమ్మగా నిలిచి, కుష్ఠ రోగులను, వికలాంగులను అందరిని ఆదరించి సేవలు అందించిన మహనీయురాలు మథర్ థెరిసా అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పరకాల పట్టణ అధ్యక్షులు డాక్టర్. మడికొండ శ్రీను, మున్సిపల్ వైస్ చైర్మన్ రేగురి విజయపాల్ రెడ్డి, కౌన్సిల్లర్లు మడికొండ సంపత్ కుమార్, దామెర మొగిలి, నల్లెల్ల జ్యోతి అనిల్, పసుల లావణ్య రమేష్, శనిగరపు రజిని నవీన్, మార్క ఉమాదేవి రఘుపతి, చందుపట్ల సుజాత తిరుపతి రెడ్డి, ఏకు రాజు, పిఏసిఎస్ ఛైర్మెన్ నల్లెల్ల లింగమూర్తి, పంచగిరి శ్రీనివాస్, కో అప్షన్ మెంబర్ షబ్బీర్, సుధమల్ల రజినికాంత్, బొచ్చు జెమిని, ఎకు సుభాష్, గడ్డం రమేష్, బొచ్చు కొమురయ్య, రత్న శైలెందేర్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణకు
# హరితహారం కార్యక్రమం



**పరకాల, ఆగస్టు 26, మనం న్యూస్ :** టిఎస్‌డబ్ల్యూఆర్ఎస్ మల్లక్కపేటలో కోటి మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్ పర్సన్ సోదా అనిత రామకృష్ణ హాజరై మాట్లాడారు. ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రవేశపెట్టిన తెలంగాణకు హరితహారంతో తెలంగాణ రాష్ట్రంలో పచ్చదనాన్ని 24 శాతం నుండి 33 శాతం పెంచే దిశగా ఉద్యమం నడుస్తుంది. సాధ్యము కావాలంటే ప్రతి ఒక్కరూ తమవంతుగా మొక్కలు నాటి తెలంగాణ రాష్ట్రాన్ని పచ్చదనముతో నింపుటకు కృషిచేయాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ శేషు, వైస్ ఛైర్మన్ విజయపాల్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ శోభరాణి, కౌన్సిలర్లు సంపత్ కుమార్, ఒంటెరు సారయ్య, దామెర మొగిలి, నల్లెల జ్యోతి అనిల్, అడప రాము, పసుల లావణ్య రమేశ్, శనిగరం రజిని నవిన్, మార్క ఉమాదేవి రఘుపతి, చందుపట్ల సుజాత సాయి తిరుపతి రెడ్డి, ఎకు రాజు, కొ-ఆప్షన్ సభ్యులు ఎర్రబెల్లి భాస్కర్ రెడ్డి, ఫాతిమా హమీద్, ఎండి షబ్బీర్ అలీ, పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు డా.మడికొండ శ్రీను, నాయకులు మున్సిపల్ ఉద్యోగులు, కళాశాల ఉపాధ్యాయులు విధ్యార్థిని విధ్యార్థులు పాల్గొన్నారు.

# బంగారు తెలంగాణ అంటే కల్వకుంట్ల కుటుంబం బంగారమైంది

## - హుబ్లీ ధార్వాడ్ హుబ్లీ వెస్ట్ నియోజకవర్గం ఎమ్మెల్యే అరవింద్ బెళ్ళడ



**పరకాల, ఆగస్టు 26, మనం న్యూస్ :** పరకాల పట్టణంలోని లక్ష్మీ సాయి కన్వెన్షన్ హాల్ లో బిజెపి పరకాల పట్టణ అధ్యక్షుడు మార్త బిక్షపతి ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హుబ్లీ ధార్వాడ్ హుబ్లీ వెస్ట్ నియోజకవర్గం ఎమ్మెల్యే అరవింద్ బెళ్ళడ, పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పెసరు విజయ చందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సమావేశంలో ధార్వాడ్ హుబ్లీ ఎమ్మెల్యే అరవింద్ బెళ్ళడ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం తెలంగాణ బంగారు తెలంగాణ అనే పేర్లు విన్నానని, తెలంగాణకు వచ్చి తెలంగాణ ప్రజలను అడిగితే తెలంగాణ బంగారం కాలేదని, కల్వకుంట్ల కుటుంబం బంగారం అయిందని చెప్తున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ ఇచ్చిన ఒక హామీని కూడా నెరవేర్చలేదని, ప్రజలందరూ తెలంగాణ పార్టీని వ్యతిరేకిస్తున్నారని అన్నారు. భారతదేశాన్ని పరిపాలించే బిజెపి నరేంద్ర మోడీ నాయకత్వాన్ని ప్రజల కోరుకుంటున్నారని అన్నారు. గ్రామాల్లో, పట్టణాల్లో ప్రతి ఒక్కరు బిజెపి ప్రభుత్వం రాష్ట్రంలో, పరకాల నియోజకవర్గంలో వస్తుందని అన్నారు. తదనంతరం పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి మాట్లాడుతూ పరకాల మున్సిపల్, గ్రామీణ, పరకాల నియోజకవర్గంలో చల్లా ధర్మారెడ్డి తరిమికొట్టడం ఖాయమని హెచ్చరించారు. ధర్మారెడ్డి కాంట్రాక్ట్ పనులే తప్ప ప్రజలకు చేసింది ఏం లేదని ప్రజలందరూ బిజెపి వైపు మొగ్గుచూపుతున్నారని, పరకాల రాజధాని అడ్డాలో బిజెపి సత్తా చూపెడతానని పరకాల ఎమ్మెల్యేను హెచ్చరించారు. పరకాల నియోజకవర్గం, తెలంగాణ రాష్ట్రం, దేశంలో వచ్చేది బిజెపి ప్రభుత్వమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు గుజ్జుల సత్యనారాయణ రావు, డాక్టర్ మురళీధర్ గౌడ్, జయంత్ లాల్, మేఘనధ్, కొండి జితేందర్ రెడ్డి, కచం గురుప్రసాద్, కౌన్సిలర్ భద్రయ్య, పుర్ణచారి, గాజుల నిరంజన్, పుట్ట రవీందర్, మార్త రాజభద్రయ్య, దుబాసి వెంకటస్వామి, సిరంగి సతీష్ కుమార్, కుక్కల విజయ్, బిజెపి నాయకులు, థకార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మీసేవ సమస్యల పరిష్కారానికి కృషి చేయండి

## -ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి కి వినతిపత్రం ఇచ్చిన డివిజన్ మీసేవ నిర్వాహకులు



**పరకాల, ఆగస్టు 26, మనం న్యూస్ :** మీసేవ కేంద్రాల నిర్వహకులు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ పరకాల శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డికి వినతిపత్రం ఇచ్చారు 2017 నాటికి మీసేవ ట్రాన్జక్షన్స్ 10 కోట్లు కన్స్ట్రక్షన్స్ దాటిన కూడా మీసేవ నిర్వాహకులకు కనీస గుర్తింపు కూడా లేకుండా పోయిందని వారు వాపోయారు ఒకప్పుడు మీసేవ నిర్వాహకన కేంద్రం నలుగురికి జీవనోపాధిగా కలిగి ఉండేదని నేడు ఒకరు బతకడం కూడా ఘనంగా మారిందని వారు అన్నారు 2010లో ఉన్న సర్వీసులను పునరుద్ధరించాలని కమిషన్లు పెంచాలని ధరణికి సంబంధించిన సర్వీసులు అన్ని మీసేవ లాగిన్ లోనే ఉంచాలని ప్రతి మీసేవ యజమాని కుటుంబానికి హెల్త్ కార్డు, ప్రతి సంవత్సరం చెల్లించే ఎంఎస్సి ఫీజులు రద్దు చేయాలని స్టేషనరీ పేపర్లను ఉచితంగా పంపిణీ చేయాలని వారు కోరారు వాటితోపాటు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఉచిత విద్యుత్ ఇంటర్నెట్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. నేడు తెలంగాణ రాష్ట్రంలో ఐటీ రంగం పురోగతి సాధించడంలో మీసేవ నిర్వాహకుల పాత్ర కూడా ఉందని వారు అన్నారు. సమస్యల పరిష్కారం కొరకై ప్రభుత్వం దృష్టి తీసుకెళ్తామని ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు ఈ కార్యక్రమంలో మీసేవ నిర్వాహకులు నారగాని రమేష్ వేముల రాజేందర్ పుల్లూరి సునీల్ వెంకట్ రెడ్డి అనుమండ్ల రాజు కోట ప్రమోద్ సామల రంజిత్ జన్ను విజయ్ విజయ్ పెండ్లి రాజకుమార్ సామల రాకేష్ పాల్గొన్నారు.

# అన్న ప్రసాద కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్





**వరంగల్ టౌన్, ఆగస్టు 26, మనం న్యూస్ :** వరంగల్ మహేశ్వరి సమాజ్ వారి ఆధ్వర్యంలో శ్రీ మద్భగవత్ కథా మహోత్సవం సందర్భంగా భద్రకాళి దేవస్థానం ఎదురుగానున్న కీర్తి గార్డెన్స్ లో నిర్వహించిన మహా అన్నప్రసాద కార్యక్రమంలో వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ శనివారం పాల్గొన్నారు.

# మదర్ థెరిసా విగ్రహానికి పూలమాల వేసిన ఈవి శ్రీనివాస్ రావు




**కాజీపేట, ఆగస్టు 26, మనం న్యూస్ :** మదర్ థెరిసా జయంతి ని పురస్కరించుకొని ఆగస్టు 26 శనివారం రోజున కాజిపేట్ లో ని మదర్ థెరిసా విగ్రహానికి సామాజికవేత్త ఈవి శ్రీనివాస్ రావు, బొద్దిరెడ్డి సతీష్ రెడ్డి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

# కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బిఆర్ఎస్ లో చేరిన 30 కుటుంబాలు



**నర్సంపేట, ఆగస్టు 26, మనం న్యూస్ :** బిఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులు, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై ఎంతోమంది గులాబీ దళంలో చేరడం రివాజుగా మారింది. కేసిఆర్ సర్కారుతోనే అభివృద్ధి సాధ్యం అనేది నానుడిగా మారింది. అందుకే అభివృద్ధి కావాలంటే బిఆర్ఎస్ ప్రభుత్వంతోనే అవుతుందని జనం బలంగా నమ్ముతున్నారు. ఈ నమ్మకంతోనే శనివారం నర్సంపేట రూరల్ మండలం నాగుర్లపల్లి గ్రామం నుండి కాంగ్రెస్ పార్టీకి చెందిన 30 కుటుంబాలు బిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది. నూతనంగా పార్టీలోకి చేరిన వారికి ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, మాజీ మండల పార్టీ అధ్యక్షులు, వార్డు సభ్యులు, క్లస్టర్ భాద్యులు, ఆర్ఎస్ఎస్ కన్వీనర్, ఇతర ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు నో బ్యాగ్ డే నిర్వహణ



**టేకుమట్ల, ఆగస్టు 26, మనం న్యూస్ :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండల కేంద్రంలో విద్యార్థులు మనం స్కూల్ ప్రోగ్రాంలో భాగంగా శనివారం టేకుమట్ల హైస్కూల్ విద్యార్థులు టేకుమట్ల పోలీస్ స్టేషన్ సందర్శించగా పోలీస్ స్టేషన్ లోని సిబ్బంది యొక్క విధుల గురించి, పోలీసులు ప్రజలతో ఏ విధమైన సత్సంబంధాలు కలిగి ఉండాలో వివరించడం జరిగింది. బాధితులకి ఏ విధంగా న్యాయం చేస్తున్నాము అని వివరించడం జరిగింది. అదేవిధంగా శనివారం నో బ్యాగ్ డే కార్యక్రమంలో భాగంగా వెలిశాల హై స్కూల్ ఆవరణలో మొక్కలను నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో టేకుమట్ల ఎస్సై గట్ల సుధాకర్, ఏఎస్ఐ అమరేందర్ రెడ్డి, జడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి, సర్పంచ్ స్వామి రావు, ఇతర కార్యకర్తలు, స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.

# శాసనమండలి డిప్యూటీ చైర్మెన్‌ను కలిసిన నన్నపునేని



**వరంగల్ టౌన్, ఆగస్టు 26, మనం న్యూస్ :** బిఆర్ఎస్ పార్టీ అధినేత తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు వరంగల్ తూర్పు బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా తనని ప్రకటించిన సందర్భంగా శాసనమండలి డిప్యూటీ చేర్మెన్ బండా ప్రకాష్ ని వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డిప్యూటీ చైర్మెన్ బండా ప్రకాష్ ఎమ్మెల్యే నరేందర్ కి శుభాకాంక్షలు తెలిపారు

# కోటి వృక్షార్చన కార్యక్రమంలో భాగంగా..

**మొదటి పేజీ తరువాయి...** అందులో భాగంగా వృక్ష సంపదను పెంచేందుకు వర్షాకాలంలో కోట్లాది మొక్కలు నాటే కార్యక్రమాన్ని సామూహికంగా ఒక మహాయజ్ఞంలా బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ పథకంలో భాగంగా రైతులు వారి పొలాల వద్ద మొక్కల పెంపకాన్ని చేపట్టాలని పిలుపునిచ్చారు. గడచిన తొమ్మిదేండ్లలో హరితహారం ఫలితాలు అబ్బుర పరిచేలా ఉన్నాయన్నారు. పర్యావరణ పరిరక్షణే లక్ష్యంగా సీఎం కేసీఆర్ సరికొత్త ఆలోచనతో ప్రారంభించిన హరితహారం ఎటు చూసినా పచ్చదనానికి, ఆహ్లాదకర వాతావరణానికి జీవం పోస్తున్నదన్నారు. జీవ వైవిధ్యానికి బలమైన పునాదులు వేసిన ప్రభుత్వం ప్రపంచ రికార్డు వైపు దూసుకుపోతున్నదని, ఈ మహోత్తం ˇమైన కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యమై విజయవంతం చేయాల న్నారు. మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

### కిట్స్ వరంగల్‌లో ఏఐసిటిఈ మ్యాండేటరీ

## స్టూడెంట్ ఇండక్షన్ ప్రోగ్రాం వాలెడిక్టరీ విజయవంతం





**వరంగల్, ఆగస్టు 26, మనం న్యూస్ :** కిట్స్ వరంగల్ 5 వేదికలలో ఏఐసిటిఈ మ్యాండేటరీ స్టూడెంట్ ఇండక్షన్ ప్రోగ్రామ్ యొక్క వాలెడిక్టరీ విజయవంతంగా నిర్వహించినట్లు, 200 పైన స్టూడెంట్ ఇంటరాక్టివ్ సెషన్ లను నిష్ణాతులైన అధ్యాపకులు





నిర్వహించినారని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె అశోక్ రెడ్డి వెల్లడించారు. శనివారం కిట్స్ వరంగల్ మొదటి సంవత్సరం బిటెక్ విద్యార్థుల కోసం ఏఐసిటిఈ మ్యాండేటరీ స్టూడెంట్ ఇండక్షన్ ప్రోగ్రామ్ (యస్ఐపి) యొక్క వాలెడిక్టరీని 2023 ఆగస్టు 26 న ఆడిటోరియం, సిల్వర్ జూబ్లీ సెమినార్ హాల్, మెకానికల్ ఇంజనీరింగ్ సెమినార్ హాల్, న్యూ సెమినార్ హాల్, సివిల్ సెమినార్ హాల్ మొదలగు 5 వేదికలలో నిర్వహించింది అని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె అశోక్ రెడ్డి తెలిపారు. ఇది ఆగస్టు 18 నుండి 26 వరకు, 2023 వరకు పది రోజుల పాటు నిర్వహించబడింది అని సగర్వంగా తెలిపారు.

కిట్స్ కళాశాల యాజమాన్యం, ఫార్మర్ రాజ్య సభ ఎంపి., కిట్స్ వరంగల్ చైర్మన్ కెప్టెన్ వి లక్ష్మీకాంత రావు, కోశాధికారి పి నారాయణ రెడ్డి, అదనపు కార్యదర్శి, హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్, అధ్యాపకులు, సిబ్బంది స్టూడెంట్ ఇంటరాక్టివ్ సెషన్ లను నిష్ణాతులైన అధ్యాపక ఆచార్యుల చే విజయవంతంగా నిర్వహించినందుకు అభినందించారు.

ఈ సందర్భంగా కిట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె అశోక్ రెడ్డి మాట్లాడుతూ ఆటోమేషన్, ప్రోగ్రామింగ్ ఇంటర్‌ఫేస్ ల ఆధారంగా స్థిరమైన కార్యాచరణను కలిగి ఉంటాయి, నేర్చుకునే యాజమాన్య పద్ధతులు, చురుకైన అభ్యాసకులుగా ఉండేందుకు జీవన నైపుణ్యాలను పెంపొందించేందుకు ఐదు వేదికల్లో మొత్తం ముప్పైకి పైగా ఆక్టివిటీస్ లను నిర్వహించామన్నారు. సార్వత్రిక మానవ విలువలు, యోగా, రోజువారీ జీవితంలో దాని ప్రాముఖ్యత, ఎన్‌సిసి, ఎన్ఎస్ఎస్ సంబంధిత కార్యకలాపాలు, మొక్స్ (ఎంఓఓసి) డిజిటల్ ప్లాట్ ఫామ్ ల ద్వారా అదనపు అభ్యాస సూచన (భారీ ఆన్‌లైన్ ఓపెన్ కోర్సులు), ఫలితాల ఆధారిత విద్య, ఉపాధి నైపుణ్యాలు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం గురించి అవగాహన, విద్యార్థి మార్గదర్శకత్వం, కెరీర్ వంటి ముఖ్యమైన కార్యకలాపాలు మార్గదర్శకత్వం, ఆవిష్కరణ, ఇంక్యుబేషన్ నైపుణ్యాలను పెంపొందించడం, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ అభివృద్ధిపై నైపుణ్యం, విద్యార్థులు వినూత్న నైపుణ్యాలను పెంపొందించు కుని విభిన్నంగా ఆలోచించి తమ రంగాల్లో రాణించాలన్నారు. దేశ ప్రగతిలో ఇంజినీరింగ్ ప్రాముఖ్యతను ఆయన ప్రస్తావించారు. ఇంజనీర్లు నైతికత, విలువలతో కూడిన విద్య నభ్యసిస్తు ప్రొఫెషనల్‌గా మెలగాలి అని సగర్వంగా తెలిపారు.

ఇంటర్మీడియట్ కు, ఇంజనీరింగ్ గ్రాడ్యుయేషన్ మధ్య అంతరాన్ని తగ్గించడానికి అంతే కాకుండా విద్యార్థి సంఘం యొక్క సమగ్ర అభివృద్ధికి జీవిత నైపుణ్యాలపై అవగాహన కల్పించడానికి పది రోజుల పాటు ఎస్ఐపి ని అని తెలుపుతు ఆయన ముగించారు. డీన్ అకడమిక్ అఫైర్స్ ప్రొఫెసర్ వి రాజగోపాల్, వివిధ విభాగాల విభాగాధిపతులు, ప్రోగ్రామ్ కోఆర్డినేటర్లు డాక్టర్ డి ప్రభాకరా చారి, డాక్టర్ కె శివ శంకర్, ఎస్ఐపి కన్వీనర్లు డాక్టర్ పి ప్రభాకర్ రావు, డాక్టర్ ఆర్ శ్రీకాంత్, రిసోర్స్ పర్సన్‌లుగా ప్రొఫెసర్ కె రాజా నరేందర్ రెడ్డి (హెడ్ఐ స్క్వేర్ అర్ఈ), ప్రొఫెసర్ కె శ్రీధర్, ప్రొఫెసర్ జి రఘోత్తం రెడ్డి, ప్రొఫెసర్ బి రమాదేవి, డాక్టర్ బి కిరణ్ కుమార్, డాక్టర్ డి హరికృష్ణ, డాక్టర్ యుఎస్ బాల్ రాజ్, డాక్టర్ కె రాజేంద్ర ప్రసాద్, డాక్టర్ వెంకట్రాములు, పిఆర్ఓ, 819 మంది విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

### కులవృత్తులకు పెద్దపీట వేస్తున్న

## ఏకైక ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వం



**హనుమకొండ, ఆగస్టు 26, మనం న్యూస్ :** కులవృత్తులకు తెలంగాణ సర్కార్ పెద్దపీట వేసి ఆదుకుంటుందని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. హనుమకొండ లోని వడ్డేపల్లి చెరువులో సమీకృత మత్స్య శాఖ అభివృద్ధి పథకంలో బాగంగా 3 లక్షల 60 వేల చేప పిల్లలను పంపిణీ చేసారు. ఈ సందర్భంగా చీఫ్ విప్ మాట్లాడుతూ ఏ రాష్ట్రంలో అమలు చేయని సంక్షేమ పథకాలు ఒక్క తెలంగాణలోనే అమలవు తున్నాయని అన్నారు. మత్స్యకారుల అభివృద్ధి కోసం మొబైల్ వాహనాలు, మోటర్ బైక్ లు అందిస్తున్నామని తెలిపారు తద్వారా మత్స్యకారులు సమీప పట్టణప్రాంతాలలో అమ్ముకునే అవకాశం ఉందని అన్నారు. చెరువుల్లో చేపలు వదలడంతో సత్ఫలితాలు వచ్చి నీలి విప్లవం వైపు బాటలు పడుతున్నాయని అన్నారు. 2016 వ సంవత్సరంలో సీఎం కేసీఆర్ మహోన్నత లక్ష్యంతో ప్రారంభించిన ఉచిత చేపల పంపిణీ కార్యక్రమం నేడు ఇతర రాష్ట్రాలు హర్షించేవిధంగా ప్రయోజనాలు కలుగుతున్నాయని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 500 ఔట్ లెట్ల ఏర్పాటు ద్వారా తెలంగాణ బ్రాండ్ పేరుతో చేపల విక్రయాలు, చేపల వంటకాలు అందు బాటులోకి వచ్చాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్యశాకాధికారి విజయ భారతి, కార్పొరేటర్లు అభినవ్ భాస్కర్, ఎలుకాంటి రాములు, ముదిరాజ్ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

